


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 7 అక్టోబర్ 2025




## రైతన్నకు తోడుగా కూటమి ప్రభుత్వం

-చేతికొచ్చిన పంట నేలపాలు కావడం బాధాకరం

-నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

-లింగంపల్లి, కడపయపల్లి, మంగంపల్లి, ఎస్ రాజంపేట, వంతాటపల్లి గాలివాన బీభత్సంతో దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన చమర్తి

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** భారీ ఈదురు గాలులకు నష్ట పోయిన ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. సోమవారం సిద్ధవటం మండలం నందు లింగంపల్లి, కడపయపల్లి, మంగంపల్లి, ఎస్ రాజంపేట, వంతాటపల్లిలో గాలి వానలకు దెబ్బతిన్న రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో



# బీ కేర్ ఫుల్






-తప్పు జరిగితే కఠిన చర్యలు,,

-పార్టీ ఫస్ట్..లీడర్ నెక్స్ట్

-ఎంతటి వారైనా ఉపేక్షించని టిడిపి అధిష్టానం

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజకీయాలలో కొనసాగే వారు బాధ్యత తో ఉండాలని,రాజకీయాలని అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించాలి అనుకునే వారికి మాత్రం ఇప్పుడు కాలం చెల్లుతుంది.ముఖ్యం టీడీపీ పార్టీలో ఎంత పెద్ద నాయకుడు అయినా ఆరోపణలు వస్తె పీకి పక్కన పడేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది నాయకులపై ఆరోపణలు వచ్చిన మిగతా 2లో

తమ నాయకులు తప్పు చేసినా ఎలాగోలా సర్దిచెప్పేలా,అసలు తప్పే చెయ్యలేదు అనేలా పార్టీలు వ్యవహరిస్తూ ఉంటాయి. అయితే ప్రస్తుతం టీడీపీ పార్టీ లో మాత్రం తప్పుకాదుకదా ఆరోపణలు వచ్చినా ఎటువంటి ఆలస్యం లేకుండా సస్పెండ్ చేసి విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవడం చూస్తుంటే పార్టీ ఫస్ట్,లీడర్ నెక్స్ట్ అనేలా పరిస్థితి కనిపిస్తుంది.నాయకులే కాకుండా వారి అనుచరులు,పార్టీ పేరు చెప్పుకొని దోచుకు తినే వారికి ఇదొక హెచ్చరిక లాంటిదని స్పష్టంగా అర్థం అవుతుంది.

## అధికారులపై చర్యలెక్కడ?

-మొలకలచెరువులో నకిలీ మద్యం పసిగట్టలేక పోయారా?

-ఇంత జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారో?

-తెలుసా తెలియదా!

-నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా అధికారులు,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో భారీ ఎత్తున నకిలీ మద్యం పట్టు పడడం, చాలా రోజుల నుండి ఒక గోడౌన్ లో తయారు చేస్తూ ఉండడం చూసి ప్రజల అవాక్కయ్యారు. అయితే ఈ వ్యవహారంలో వ్యాపారులతో పాటు టిడిపి నాయకులు కూడా పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పార్టీ నుంచి కూడా తొలగించారు. అయితే ఇన్నాళ్లు ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారు చేస్తుంటే మరి అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న అందరిలోనూ నెలకొంది. ముఖ్యంగా ఈ నకిలీ మద్యం తయారు చేసే గోడౌన్ పాత హైవే కి ఆనుకొని ఉండడం, ఇక్కడ గతంలో డాబా ఉండడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆ గోడౌన్ లో ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు హాని కలిగించే నకిలీ మద్యం తయారు చేస్తున్న విషయాన్ని పసిగట్టకపోవడం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన సాక్ష్యంగా మారింది. ఎందుకంటే ప్రతిరోజు ఈ ప్రాంతంలో చాలామంది మందుబాబులు మందు తాగుతుంటే వారిని పట్టుకుని పోయి కేసులు కట్టిన సందర్భాలు ఉన్నాయి. మరి ఇంత పెద్ద ఎత్తున గోడౌన్ లో మందు తయారు చేసి సరఫరా చేస్తున్న అధికారులకు తెలియలేదు అంటే మరి పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ నాయకులకు భయపడి, వారి ప్రలోభాలకు లొంగి అటువైపు తొంగి చూడలేదు అనుకుంటే మరి నాయకులపైనే పార్టీలు చర్యలు తీసుకుంటున్న సమయంలో మిగతా 2లో

## శివారెడ్డి కుటుంబానికి అండగా ఉంటా..

- కుటుంబ సభ్యురాలని పోగొట్టుకోవడం చాలా బాధాకరం

- కుమారి రేణుక పార్థివదేహానికి ఘన నివాళి,

-అంత్యక్రియల్లో పాల్గొన్న చమర్తి

-ధైర్యంగా ఉండాలి. తోడుగా టిడిపి కుటుంబం ఉంది,,

-చమర్తి జగన్ మోహన్ రాజు

2లో



## పీకేఎం ఉడా చైర్మన్ పదవికి సురేష్ బాబు వన్నెతెస్తారు

**- విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పీకేఎం ఉడా చైర్మన్ పదవికి డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు వన్నెతెస్తారని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,టిడిపి ప్రముఖుల సమక్షంలో పలమనేరు,కుప్పం, మదనపల్లె,తంబళ్లపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మనుగా డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ నేపథ్యంలో పచ్చిపాల రామకృష్ణ ఆచారి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన సురేష్ బాబు మంచి విద్యావంతుడని, ఆయన ఈ పదవికి సరైన వ్యక్తి అని కొనియాడారు.నామినేటెడ్ పదవుల భర్తీలో కూటమి ప్రభుత్వం సమన్యాయం పాటిస్తోందని ప్రశంసించారు.డి.ఆర్.సురేష్ బాబు సారధ్యంలో పీకేఎం ఉడా దిగ్విజయంగా ముందుకు సాగాలని,ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిపి మదనపల్లి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,సీనియర్ నాయకులు జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనల భూములను దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :**కోళ్లబైలు గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 599/123456లో ఉన్న 9.15 ఎకరాల భూములు అనేక సంవత్సరాలుగా మా ఆధీనంలో ఉన్నట్లు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులు విన్నవించారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులు పి.బొజ్జప్ప,వేమ నారాయణ,కోనయ్య,రెడ్డి రమణ,ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, కొల్లాయప్ప,వెంకటప్ప, హనుమంతు, ఆనంద,సంతోష్ తదితరులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమానికి గిరిజన నాయకుడు ఆవుల మల్లికార్జున అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన పలువురు రైతులు 9.15 ఎకరాల భూములపై ఆధారపడి బతుకుతున్నట్లు తెలిపారు.ఆదివారం రోజు కొంతమంది దౌర్జన్యంగా తమ భూముల్లోకి ప్రవేశించి ఆక్రమించేందుకు ప్రయత్నించాం న్నారు. తమపై దాడి చేసేందుకు కూడా ప్రయత్నించారని ఆరోపించారు.అయితే సదరు వ్యక్తులు భూమిని గతంలో తమకు అమ్మివేసినట్లు చెప్పారు.తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి కూడా సంఘటనా స్థలానికి వచ్చి విచారణ చేయడం జరిగిందన్నారు.నిరసన అనంతరం ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులతో కలిసి ఆవుల మల్లికార్జున సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు.

## కల్తీ మద్యం తయారీ విషయంలో జయచంద్రారెడ్డిపై వేటు

**- బి.కొత్తకోటలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ములకలచెరువు కల్తీ మద్యం తయారీ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నియోజవర్గం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డిపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేయడంతో టిడిపి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ వర్గీయులు బి.కొత్తకోటలో సంబరాలు చేసుకున్నారు.సోమవారం పట్టణంలోని జ్యోతి చౌక్ నందు బాణాసంచాలు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.సాధారణంగా ఎక్కడైనా ప్రతిపక్ష నాయకులపై వేటుపడిన,కేసులు నమోదైన సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీ,అయితే తంబళ్లపల్లె నియోజకవర్గంలో 2024లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన దాసిరిపల్లె జయచంద్రా రెడ్డి అనంతరం ఇన్చార్జిగా కొనసాగుతూ సొంత పార్టీ నేతలను నానా ఇబ్బందులకు గురిచేశారని అధిష్టానం వద్ద వాపోయారు.ఆ పార్టీ నేతలు గత కొన్నాళ్లుగా వైసిపి నాయకులకు జయచంద్రా రెడ్డి అండగా నిలుస్తున్నారని,గత కొన్నాళ్లుగా టిడిపి సీనియర్ నాయకులు మరియు జి శంకర్ యాదవ్ వర్గీయులు గళం విప్పుతున్నారు.కార్యకర్తలను పట్టించుకోకుండా వైసీపీలో నుంచి వచ్చిన కొందరికే బి.కొత్తకోట మండల బాధ్యతలు ఇచ్చి టిడిపి సీనియర్ నాయకులకు అన్యాయం చేస్తున్నాడని వాదిస్తూ వచ్చారు.ఈ నేపథ్యంలో అక్రమ మద్యం స్కాంలో ఆరోపణలు ఎదుర్కొని పార్టీకి చెడ్డపేరు తెచ్చిన నేపథ్యంలో టిడిపి అధిష్టానం సస్పెండ్ చేయడంతో సంబరాలు జరుపుకున్నట్లు తెలుగు తమ్ముళ్లు తెలిపారు. కొత్త ఇన్చార్జి రాకతో తంబళ్లపల్లిలో టిడిపి పూర్వవైభవంగా సంతరించుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు.



## అధికారులపై చర్యలెక్కడ?

**(మొదటి పేజీ తరువాయి)**మరి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో నాయకులు చెప్పిన తప్పుడు పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేసే అవకాశం ఉండదని పలువురు ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇంత పెద్ద ఎత్తున గోడౌన్ నుంచి బహిరంగంగానే లారీల్లో మద్యం షాపులకు పల్లెలకు వెళ్తుంటే మరి సంబంధిత అధికారులు ఎక్కడ నిద్రపోయారో అర్థం కాదు కానీ ఇన్నాళ్లు జరిగిన తంతులు అధికారులను కూడా విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎందుకంటే ప్రజల కష్టాలతో జీతాలు తీసుకుంటూ ప్రజల ప్రాణాలు తీసే నకిలీ మద్యం విషయంలో చూసి చూడనట్లు వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటేనే మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతంకావు.

మరి అధికారులైనా నాయకులైనా ఈ తప్పులో ఎవరు భాగస్వాములైన కఠిన చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

## శివారెడ్డి కుటుంబానికి అండగా ఉంటా..



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** టిడిపి కుటుంబంలో తమ సభ్యురాలిని కోల్పోవడం చాలా బాధాకరం అని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం ఒంటిమిట్ట మండలం మలక్కాట్ పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి సతీమణి కుమారి రేణుక ఆదివారం రోడ్డు ప్రమాదంలో చనిపోగా గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకొని కుమారి రేణుక పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో నాకు మొదటి నుండి రాజకీయాల్లో నాకు చేదోడువాదోడుగా ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు శివారెడ్డి కుటుంబంలో ఇలా దురదృష్ట సంఘటన జరగడం చాలా బాధగా ఉందనీ, కుటుంబం మనో ధైర్యంగా ఉండాలని వారికి తాము అంతా అండగా ఉంటామని,అలాగే టీడీపీ కుటుంబం తోడుగా ఉంటుందని,పిల్లల భవిష్యత్తు కోసం అందరూ ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.





## రైతన్నకు తోడుగా కూటమి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**ఆదివారం రాత్రి గాలివాన బీభత్సంతో దెబ్బతిన్న పంటలను చూస్తుంటే చాలా బాధగా ఉందని, ప్రతి రైతుకు పంట చేతికొచ్చే దశలో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలా జరగడం బాధగా ఉంటుందని, కానీ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా అధికారులకు పలు సూచనలు చేసి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి ఎంత మేర నష్టం జరిగిందో అంచనా వేయాలని సూచించారు. వర్షాల వల్ల పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిని ఆనుకుని ఉన్న భూములు కోతకు గురవడంతో రైతులు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తికి తెలియజేయడంతో ఆ భూములను పరిశీలించి ఆ భూములు కోతకు గురవకుండా వాటికి ప్రత్యామ్నాయం ఆలోచించి వాటికి తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## బీ కేర్ ఫుల్

**(మొదటి పేజీ తరువాయి)** వెంటనే పార్టీ నుండి తొలగించి విచారణ చేపట్టారు.అయితే కొంతగా నకిలీ మద్యం తయారీ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి నీ కూడా టీడీపీ పార్టీ నుండి సస్పెండ్ చేసి పూర్తి విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే తప్పు చేస్తే ఎవ్వరికైనా తిప్పలు తప్పవని, ఏ మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టంగా తెలియజేస్తున్నారు.

### అన్నమయ్య జిల్లాలో డేంజర్ బెల్స్

టిడిపి అధిష్టానం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో అన్నమయ్య జిల్లాలో అనేక నియోజక వర్గాల్లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి.ఎవరు తప్పు చేసిన ,తప్పు చేసే వారిని ప్రోత్సహించినా,తప్పు చేస్తున్నారని తెలిసి నిర్లక్ష్యం చేసినా ఆ తప్పు నాయకులకు చుట్టుకునే అవకాశం ఉండడం తో జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీ పేరు,నాయకుని పేరు చెప్పుకొని చేస్తున్న తప్పులు నాయకుల మెడకు చుట్టుకునే అవకాశం మెండుగా ఉన్నాయి.ఎందుకంటే చాలా నియోజకవర్గాలలో ఇసుక,మద్యం,భూ కబ్జాలతో పాటు ఇతర వ్యవహారాలు జోరుగా కొనసాగుతున్నాయి.అయితే ఈ తప్పులు సదరు ఇంచార్జీలకు తెలిసి జరిగినా,తెలియక జరిగినా నియోజకవర్గ బాధ్యులు వారే కాబట్టి తప్పు జరిగితే చర్యలకు కూడా వారే బాధ్యులు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.మరి టిడిపి అధిష్టానం దెబ్బకి మిగిలిన వారు కూడా బికేర్ఫుల్ గా పని చెయ్యాల్సిందే.

# కల్తీ మద్యం తయారు చేస్తున్నా టిడిపి వారిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



**కేవి పల్లి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో లిక్కర్‌స్కామ్ జరిగిందో లేదో తెలియదు గాని ఆరోపణలతో వైసీపీ నాయకులను అరెస్టు చేసి జైలుకు పంపించిన విషయం రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు ఈ నేపథ్యంలోనే మొలకలచెరువులో కల్తీ మద్యం తయారీలో టిడిపి వారి హస్తం ఉందని తెలిసిన నేపథ్యంలో టిడిపి అధిష్టానం కంటి తడుపు చర్యగా వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుపోకుండా వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టివిల్ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు తెరిచి మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే యథారాజా, తాజా ప్రజా అన్నచందంగా రాష్ట్ర ప్రభుత్వం మద్యం విక్రాయాలలో అధిక సంపాదనతో రాష్ట్ర ఖజానా నింపుకోవాలని చూస్తుంటే కిందిస్థాయి అధికారులు కూడా వైన్ షాపులు యొక్క వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నటువంటి పరిస్థితి జిల్లా లో ఉందని వారు అన్నారు కల్తీ మద్యంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలే అరికట్టకుండా ఆదాయం కోసం వైన్ షాపులు పక్కన సిట్టింగ్ రూములో ఏర్పాటుకు సన్న హాలు చేస్తున్నాం అని చెప్పటం చూస్తే ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు వెంటనే కల్తీమద్యం తయారు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# వయోవృద్ధుల శ్రేయస్సుకు ఎన్.మునిగోపాలకృష్ణ సేవలు అమోఘం

**- రాష్ట్రస్థాయి అవార్డుతో గౌరవించిన ఏపీ ప్రభుత్వం**

**- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేళ ప్రదానం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించు కొని గుంటూరు శంకరన్ కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనభరిచిన సీనియర్ సిటిజన్ల కు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గల్లా మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ డైరెక్టర్ రవిప్రకాష్ రెడ్డి,రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారి,గుంటూరు జిల్లా కలెక్టరు తమీమ్ అన్సారియా,సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర చైర్మన్ నారాయణ స్వామి,పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు (మాజీ కలెక్టరు),(గ్రంధాలయ చైర్మన్ కోటేశ్వరరావు)ల ఆధ్వరర్వంలో రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేశారు.అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణకు రాష్ట్రస్థాయి అవార్డు అందించింది.అలాగే శాలువ,పూలమాల, జ్ఞాపిక, అప్రిసియేషన్ సర్టిఫికెట్ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మునిరత్నం,ప్రొపెసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రముఖ నవల రచయిత టిఎస్ఏ కృష్ణ మూర్తి,అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జగన్మోహన్,ఆర్గనైజర్ ఎన్.వి నాయుడు,మహిళా ప్రతినిధి సరస్వతమ్మలు అవార్డు గ్రహిత మునిగోపాల కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా స్టేట్ డైరెక్టర్ రవి ప్రకాష్,గుంటూరు జిల్లా కలెక్టరు,స్టేట్ ప్రిన్సిపాల్ సెక్రటరీలు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రస్థాయిలో గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున అవార్డు అందుకోవడం పట్ల మునిగోపాలకృష్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందని,వయోవృద్ధుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అమర గాయకుల విగ్రహాల స్థాపనకు అనుమతి ఇవ్వండి

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మహానగరంలో అమర గాయకుల ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాల స్థాపనకు అనువైన ప్రదేశాలను మంజూరు చేయాలని కోరుతూ రాజంపేట సబ్ కలెక్టర్ భావన, జిల్లా అధికారులకు రాజంపేట మున్సిపల్ కమిషనర్ వారికి సోమవారం వినతి పత్రాలను అందజేసినట్లు కళాంజలి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ కళాంజలి ఒక ప్రకటనలో తెలిపారు. ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి డిసెంబర్ 4వ తేదీ, వర్ధంతి ఫిబ్రవరి 11వ తేదీ ప్రతి ఏడు నిర్వహిస్తున్నామని అలాగే గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం



జయంతి వర్ధంతులను నిర్వహిస్తున్నామని పేర్కొంటూ తెలుగు సినీ రంగంలో విశ్వవిఖ్యాతిగాంచిన తెలుగు గాయని గాయకులైన అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు గాన గంధర్వుడు బాలసుబ్రమణ్యం గార్ల విగ్రహాలను స్థాపించెందుకు అనుమతి ఇవ్వాలని కోరుకుంటూ వినతిపత్రాన్ని అందజేశారు.

# వైఎస్ఆర్సిపి బలోపేతానికి డాక్టర్ తిప్పారెడ్డి సేవలు ఎంతో అవసరం

**- మాజీ ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ఏ.కరీముల్లా దంపతులు**

**- వైకాపా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరుగా ఎంపికపై హర్షం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి, అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ మరియు ఎస్.ఏ.కరీముల్లా ఆయన మదనపల్లి మునిసిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానాలు మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరుగా నియమించిన సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మదనపల్లి నియోజకవర్గంలో పార్టీకి తిరిగి పూర్వవైభవం సంతరించుకోవటానికి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సలహాలు,సూచనలతోపాటు వారి నాయకత్వం ఎంతో అవసరం ఉందని పేర్కొన్నారు.వారి సూచనల మేరకు పార్టీని బలోపేతం చేయటంలో తమవంతు కృషిచేస్తామని పేర్కొన్నారు.గతంలో ఆయన ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం పార్టీ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు.డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిని పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరుగా ఎంపిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీలో “పి.సి.బి. డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్” పై ప్రాక్టికల్ వర్క్‌షాప్





రాజంపేట,మేజర్ న్యూస్: రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్సిటీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇ.ఈ.ఇ) విభాగం ఆధ్వర్యంలో, టెక్నోట్రాన్ సొల్యూషన్స్, నెల్లూరు సంస్థ సహకారంతో “పి.సి.బి. రూపకల్పన మరియు తయారీ (డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్)” పై మూడు రోజుల ప్రాయోగిక వర్క్‌షాప్ ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ అక్టోబర్ 8, 2025 వరకు కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో రెండవ సంవత్సరం ఇ.ఈ.ఇ. విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ వర్క్‌షాప్‌కు వనరుల వ్యక్తులుగా దుర్గా చరణ్ అలిమిలి (సాంకేతిక సహాయకుడు), వనం చెంచు కేసవర్ధన్ (జూనియర్ ఇంజినీరు) మరియు మోహన్ మనీదీప్ (రూపకల్పన ఇంజినీరు), టెక్నోట్రాన్ సొల్యూషన్స్ సంస్థ నుండి సేవలందిస్తున్నారు. ఈ వర్క్‌షాప్‌కు డాక్టర్ ఎస్. సురేశ్, డాక్టర్ పి. సురేశ్ బాబు, డాక్టర్ ఎన్. సి. అల్లూరయ్య, డాక్టర్ ఎన్. విజయభాస్కర్, జి. ఎం. సుభాన్, మరియు ఎస్. రూబీనా కోఆర్డినేటర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ప్రారంభ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పి.సి.బి. రూపకల్పన, తయారీ సాంకేతికతలు మరియు సర్క్యూట్ నమూనా తయారీ (ప్రోటోటైపింగ్) లో ప్రాయోగిక అనుభవాన్ని పొందనున్నారు.



# స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు సేవలందించాలి

## -ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పరిధిలోని రామాపురం పోలీస్ స్టేషన్‌ను సోమవారం నాడు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపిఎస్ ఆకస్మికంగా సందర్శించారు. స్టేషను ప్రాంగణం, పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మమేకమై వారి సమస్యలు, సవాళ్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషనుకు వచ్చే వృద్ధులు, మహిళలు, బాధితుల పట్ల అప్యాయంగా, ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు. నేరస్థుల పట్ల మాత్రం కఠినంగా వ్యవహరించాల్సిన అవసర ముందని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించే దిశగా స్మార్ట్ పోలీసింగు ద్వారా టెక్నాలజీ వినియోగం పెంచాలని సూచించారు.స్టేషను పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా, సుందరంగా ఉంచాలని ఆదేశించారు. రామాపురం పరిధిలోని ఘాటు రోడ్లలో జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలలపై దాడులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి వినియోగం, సైబరు నేరాలు, రహదారి భద్రత అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.విధులు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, పిల్లల భవిష్యత్తుపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంచుతూ, సమర్ధంగా పని చేసే వారికి రివార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. దర్యాప్తులో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
మంగళవారం
7 అక్టోబర్ 2025

# గోకులం షెడ్డు ప్రారంభించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక వెంకటరెడ్డి పల్లి గ్రామపంచాయతీ అరుంధతి వాడలో సోమవారం 1,80,000 వ్యయంతో లబ్ధిదారుడు నగిరిపాటి చంగయ్య కు నాలుగు పశువుల సంరక్షించుట కొరకు గోకులం షెడ్డును ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ గోకులం షెడ్డు ను ప్రారంభించడానికి రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి వి నాగిరెడ్డి అధ్యక్షత వహించగా, ఏపీవో మృత్యుంజయరావు పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే పశువుల సంరక్షణ కొరకు నగిరిపాటి చెంగయ్య అభ్యర్థన మేరకు ఈ గోకులం షెడ్డును ప్రభుత్వం ద్వారా కేటాయించడం జరిగిందని తెలియజేస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడుతుందని ప్రజల కష్ట,నష్టాలను తెలుసుకొని వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు కావాలో





వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల పక్షాన నిలబడే ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ, ఈ షెడ్డు నిర్మించడం ద్వారా పశువులు ఎండ్లకు వర్షానికి సంరక్షించడానికి దోహదపడుతుందని, రానున్న వర్షాకాలంలో పశువులు బయటికి వెళ్లి మేత మేయడానికి వీలుకాని పక్షంలో దానాను నిలువ ఉంచుకోవడానికి వీలుగా ఈ షెడ్డు కూడా ఉపయోగపడుతుందని తద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ శివ శంకర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు కుమార్, శ్రీహరి, ప్రకాష్ మరియు ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెంకటరెడ్డి పల్లి అరుంధతి వాడ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన

### టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ హర్షం

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ పేర్కొన్నారు.సోమవారం పెద్దమండ్యం నాలుగు రోడ్ల కూడలి ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం జెండా ఆవిష్కరించారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా ప్రతి ఆటో డ్రైవరుకు రూ.15 వేలు అందజేసిన నేపథ్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కూటమి నేతలు ఆటో వాలాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందరికీ పారదర్శకంగా అమలు చేస్తున్నా మన్నారు.మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేయ దంతో,ఆటో వాలాలకి సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలిచి ప్రజల జీవితాల్లో వెలు గులు నింపారన్నారు.సంక్షేమ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు నూతన వరవడిని సృష్టిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షుడు నటరాజ్ నాయక్,కూటమి నాయకులు మైసూర్ శ్రీని వాసులు, బాలసుబ్రమణ్యం,అస్రఫ్,నాగూర్ వలి, పెద్దన్న,టీఎన్ఎస్ఎఫ్ బోడెం భాను యాదవ్, జిట్టా రమేష్,డాక్టర్ రమేష్,ఖాదర్ బాషా,రఫీ, వేణు గోపాల్ రెడ్డి,సుబ్బరామిరెడ్డి,వీర ఓబులేష్, ప్రకాష్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రావెల్ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ,ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం వై. కోట పంచాయతీ ఎద్దలవారిపల్లి గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతుల మీద ఘనంగా నిర్వహించిన ఎద్దలవారిపల్లి గ్రావెల్ రోడ్ భూమి పూజ గ్రామాలకు రోడ్డు, మంచినీటి లాంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పదంలో నడిపించడమే కూటమి ప్రధాన లక్ష్యం..అరవ శ్రీధర్ పూజా కార్యక్రమం నిర్వహించిన తరువాత గ్రావెల్ రోడ్డుకు సంబంధించిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా , ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలి పారు. రోడ్లు, నీటి సదుపాయాలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రజల అవసరాలు తీర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే క్షేత్ర స్థాయి పర్యటన




**నందలూరు మేజర్న్యూస్:** రాజంపేట మండలంలోనీ కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం క్షేత్రస్థాయి విజ్ఞాన పర్యటన చేశారు. ప్రధానోపాధ్యాయులు భారతి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు ఓబులేసు, ఎస్.వి.రామరాజు, రాజయ్య, అనిల్ కుమార్, అమరావతి, ప్రణవి కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కొత్త బోయినపల్లిలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహం, గుండ్లూరు శ్రీ సాయి బాబా ఆలయం, నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మున్సిఫ్ కోర్ట్, రైల్వే స్టేషన్, నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం, బౌద్ధ రామాలు తదితర ప్రాంతాలను విద్యార్థినీ విద్యార్థులతో కలసి సందర్శించారు. వాటి ప్రాముఖ్యతను వివరించారు..

# ఈనెల 9న మండల సర్వసభ్య సమావేశం

**సుండుపల్లె మేజర్న్యూస్ :** సుండుపల్లిమండలం మండల అభివృద్ధి కార్యాలయంలోఈనెల9వతేదీన ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశంనిర్వహిస్తున్నట్లుఎంపీడీవోసుధాకర్రెడ్డితెలిపారు. వారు తెలియ జేస్తూ మండలంలోనిఅన్నిశాఖల ప్రభుత్వ అధికారులు హాజరుకావాలని తెలిపారు.

# విశేషంగా ఆకట్టుకున్న మెగా ల్యాప్‌టాప్,టెక్నో గాడ్జెట్స్ ఎక్స్‌పో

### – ఆసక్తిగా పాల్గొన్న మిట్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్–టు–బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు మెగా ల్యాప్‌టాప్ టెక్నో గాడ్జెట్స్ ఎక్స్‌పోను ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ మెగాల్యాప్‌టాప్అండ్‌టెక్నోగాడ్జెట్స్ఎక్స్‌పోలోపాల్గొని అత్యాధునిక టెక్నాలజీలతో ప్రముఖ బ్రాండ్‌ల ల్యాప్‌టాప్‌లు,మొబైల్ ఫోన్స్,స్మార్ట్ పరికరాలు పనిచేసే విధానం మరియు ఫ్రీ బుకింగులు చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ ఎక్స్‌పో విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు అధ్యాపక సభ్యులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.నూతన పరికరాలు,అత్యాధునిక టెక్నాలజీలతో కూడిన టెక్నో గాడ్జెట్స్ చూసి విద్యార్థులు ఆకర్షితులయ్యారని ఆయన వెల్లడించారు.




# కూటమి పాలనలో ఆటో డ్రైవర్లు సంబరాలు..

### టిడిపి మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలకేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో సోమవారం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో కలిసి కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలగిరిసిద్ధప్పమాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొద్దుతోందని ఇటీవల కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కు రూ 15000 వేలు అందజేసి, ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకుందని అన్నారు. ఆటో డ్రైవర్ల కష్టాలను తెలుసుకున్న ప్రభుత్వం వారి కుటుం బాల ను ఆదుకునేందుకు రూ. 15 వేలు ఆటో డ్రైవర్ల అకౌంట్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు ఈ నిధులను జమ చేయడంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్ట హరి, మౌలా, వెంకటస్వామి, చెన్నకృష్ణ, ,కూటమి నాయకులు తోటగిరిధర్, నాగరాజు, సోము, జెసిబి సుధాకర్,విజయ్,కుమార్,శివన్న, ప్రసాద్ కుమార్, హరి ప్రసాద్, చాంద్ భాషా, ఇమామ్ భాష, నారాయణ, ఆటోడ్రైవర్లుకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్



## 13.50 లక్షల విలువ గల 25 వాహనాలు స్వాధీనం - వివరాలు వెల్లడించిన డీఎస్పీ మహేంద్ర

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : అంతర్రాష్ట్ర బైకుల దొంగను సోమవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు డిఎస్పీ మహేంద్ర,సీఐ కళా వెంకటరమణలు స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద నిందితున్ని అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు.అరెస్టుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ చిత్తూరు జిల్లా,పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లెకు చెందిన పులి వెంకటరెడ్డి (33) మదనపల్లెతోపాటు కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా,తిరుపతి జిల్లా ప్రాంతాల్లో సుమారు 40 బైకులు దొంగలించాడన్నారు.వీటిలో 25 వాటిని స్వాధీనం చేసుకున్నామని,ఇంకా 20 వాహనాల వివరాలు తెలియాల్సి ఉందన్నారు.పొరుగు రాష్ట్రంలో చోరీ చేసిన వాహనాలను ఆంధ్రప్రదేశ్ అమ్మడం,ఏపిలో చోరీ చేసిన వాహనాలను పక్క రాష్ట్రంలో అమ్ముతూ సొమ్ము చేసుకునేవాడని తెలిపారు.బైకులు చోరీకి గురవుతుండడంతో నిఘాపెట్టిన మదనపల్లె తాలూకా పోలీసులు బసినికొండలో వాహనాల తనిఖీలో ఉండగా ద్విచక్రవాహనంలో అటుగా వచ్చిన నిందితుడు వెంకట్ రెడ్డి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయడంతో పట్టుకోవడం జరిగిందన్నారు.విచారణలో నిందితుడు నేరం ఒప్పుకోవడంతో దాచిపెట్టి 25 బైకులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని తెలిపారు.కేసు దర్యాప్తును కొనసాగించి చోరికి గురైన మరిన్ని వాహనాలను రికవరీ చేస్తామని డిఎస్పీ తెలిపారు.

# మహిళా పోలీసులకు అవగాహన సదస్సు..

**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర ములకలచెరువు, బి.కొత్తకోట,పెద్దతిప్పసముద్రం,తంబళ్లపల్లె,పెద్దమండ్యం మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళ పోలీసులు వారి వారి గ్రామాల పరిధిలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు, ఫోక్సో మరియు చైల్డ్/మహిళ మిస్సింగ్ కేసులు, గ్రామాలలో బెల్ట్ షాపులు, కోడి పందాలు, పేకాట గురించి ఖచ్చితమైన



సమాచారం సేకరించాలని, వారికి వచ్చిన సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ లకు సరైన సమయంలో చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములకలచెరువు సీఐ వెంకటేశులు, ఎస్సైలు నరసింహుడు, హరిహర ప్రసాద్, ఉమామహేశ్వర్ రెడ్డి, సి వెంకటేశ్వర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం




**రాయచోటి రూరల్, మేజర్న్యూస్** : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఐదు రోజులపాటునిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకుఘనంగాశ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఐఐటి ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానంద పాల్గొని ఉపా ధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణా త్మకంగాప్రసంగించారు.ఈసందర్భంగా మాట్లాడిన డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి,నేటి విద్యా వ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనా త్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు.డాక్టర్ జి.ఎన్.వివేకానంద మాట్లాడుతూ ఫ్యాకల్టీ డెవల ప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనాపరమైన దృక్కోణం, మరియు ఆవిష్కరణాత్మకఆలోచనాపద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్ర మాలు విద్యా సంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయ పడ్డారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతోఈ ఏఫ్‌డిఏఫ్ నిర్వహిస్తున్నా మన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు కి, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్యకి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతికికృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలోవివిధ విభాగాల హెడ్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాలనుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారని తెలియజేశారు.అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# గ్లోబల్ గ్యాన్ అకాడమీ ఆధ్వర్యంలో నందలూరు వాసికి పురస్కారం

**నందలూరు మేజర్న్యూస్:** గ్లోబల్ గ్యాన్ అకాడమీ కోలార్, బెంగళూరు వారి ఆధ్వర్యంలో ప్రపంచ టీచర్స్ డే 5 సెప్టెంబర్ 2025 వ తేదీన 6వ వార్షికోత్సవము సందర్భమున కె .ఎస్.ఆర్.ఎం.ఇంజినిరింగ్ కాలేజి వైస్సార్ కడప జిల్లా లోని కందుల శివనంద రెడ్డి మెమోరియల్ ఆడిటరియంలో గ్లోబల్ ఇంటర్నెషనల్ ఉత్తమ టీచర్స్ అవార్డు గ్రహీతలకు మరియు స్వచ్ఛంద సేవా సంస్థ లకు సన్మాన గ్రహీతలకు సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమం లో నందలూరువాసివేపగుంటసాంరాజ్ 47 సంవత్సరాలు వివిధ సేవరంగా లలో, వివిధ స్వచ్ఛంద సంస్థలలో సేవా కార్యక్రమాలను చేస్తూ తమ సంస్థ అద్వర్యములో నిర్వహిస్తున్న వివిధ విద్యా, క్రీడా, వైద్య, ఆధ్యాత్మిక, సాంస్కృతిక. మరియు సంఘసేవ కార్యక్రమములు చేయడం జరిగింది. కోవిడ్-19 కరోనా లాక్ డౌన్ లో 283 రోజులు




వేపగుంట సాంరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నందలూరు బస్టాండ్ కూడలిలో సేవా చేయడం జరిగినది. కావున గ్లోబల్ గ్యాన్ అకాడమీ కోలార్, బెంగళూరు వారి ఆధ్వర్యములో జాతీయ స్థాయిలో లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు 2025గా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు: పసుపులేటీ శంకర్ అధ్యక్షులు, పోతన సాహితీ అకాడమీ ఒంటిమిట్ట, డాక్టర్ రూక్ సనా హాసన్, మేనేజిగ్ డైరెక్టర్, గ్లోబల్ గ్యాన్ అకాడమి కోలార్, డాక్టర్ ఎ . వి వి.కుమార స్వామి, ప్రిన్సిపాల్,త్రిపుల్ఐటి,కాలేజీపులివెందుల.డాక్టర్ నాగేంద్రప్రసాద్,ప్రిన్సిపాల్, కె . ఎస్. ఆర్.ఎం. ఇంజనీరింగ్ కాలేజీ కడప, డి . జె.సమత నాయుడు,. నేషనల్ అంబాసిడర్, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ. గ్లోబల్ గ్యాన్ అకాడమీ, కోలార్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి విశిష్ట సేవ పురస్కారం అవార్డు గ్రహీత రెడ్డయ్య రాజు



**సుండుపల్లి మేజర్న్యూస్** : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగ పత్రిక ఆధ్వర్యంలో గోదావరి టాలెంట్ టెస్ట్ రాజమండ్రి రౌండ్ ఆఫ్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో విశిష్ట సేవ పురస్కార అవార్డులతో ప్రముఖులకు సత్కరించారు. అందులో భాగంగా ప్రైవేటు పాఠశాలల ను స్థాపించి విద్యార్థులను ఉన్నత స్థాయికిఎదగడానికి కృషి చేస్తున్న సుండుపల్లి మండలానికి చెందిన ప్రైవేటు (వశిష్టచైతన్య)పాఠశాలలకరెస్పాండెంట్ కొండూరు రెడ్డయ్య రాజు రాష్ట్రస్థాయి విశిష్ట సేవా పురస్కారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యాటక సంస్కృతిక సినిమా టోగ్రఫీ శాఖమంత్రులుకందుల దుర్గేష్ చేతుల మీదుగా విశిష్ట సేవ పురస్కార అవార్డు 2005 గాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అవార్డులు వచ్చినప్పుడుఇంకాఎంతోబాధ్యతగావ్యవహరించేవిధంగా చేస్తాయని అన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక మైసూర్ వారి పల్లె స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఎన్నిక అయినా మైసూరవారిపల్లి పంచాయతీ కార్యదర్శి మహేష్ మరియు సర్పంచ్ సంయుక్త అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అందుకోవడం జరిగినదని సర్పంచ్ సంయుక్త ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబుని సన్మానించిన ఉదయ్ మోహన్ రెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : పలమనేరు, కుప్పం,మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పీకేఎం ఉడా) చైర్మనుగా డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడైన డాక్టర్ సురేష్ బాబు పీకేయంఉడా ఛైర్మనుగా ఎంపిక కావడం ప్రశంసనీయమన్నారు.సురేష్ బాబు తండ్రిబి.ఆర్‌దొరస్వామినాయుడుకిరాజకీయంగామంచి గుర్తింపు ఉందన్నారు. తద్వారా సురేష్ బాబు ఈ పదవికి వన్నెతీసుకొస్తారని ఆయన వెల్లడించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి భవిష్యత్తులో సురేష్ బాబు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



# కెమికల్ ఫ్యాక్టరీ మాకొద్దు మా ప్రాణాలే మాకు ముద్దు

ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయండి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలంలో ఆదివారం గోవిందంపల్లి పంచాయతీ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న కెమికల్ ఫ్యాక్టరీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని గ్రామస్తులు ఫ్యాక్టరీ వద్ద భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. కెమికల్ ఫ్యాక్టరీ మాకొద్దు, మా ప్రాణాలే మాకు ముద్దు అంటూ గ్రామస్తులు పెద్దగా నినాదాలు చేశారు. ప్రస్తుతం మంగంపేటలో భారీ ఎత్తున ఇప్పటికే ఉన్న కాలుష్యం వల్ల పిల్లలు వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని,మురళ ఇప్పుడు తీసుకొస్తున్న కొత్త ఫ్యాక్టరీల నిర్మాణం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుందనిగ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి కెమికల్ ఫ్యాక్టరీలు నిర్మాణం చేయకుండా ఆపాలని ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ప్రజలనుకాపాడాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ జన సమూహంతో నినాదాలతో హెూరెత్తిస్తూ ఫ్యాక్టరీ మా వద్దు అని ఆవేదన వెలిబుచ్చారు.

# నూతన వరుడిని ఆశీర్వదించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు టౌన్ ఎస్ఎస్ కన్వర్షన్ నందు మార్కెట్‌వీధికిచెందినషేకషమీం కుమారుని వల్లిమా కు హాజరై నూతన వరుడికిఆశీర్వాదంశుభాకాంక్షలుతెలియజేసినకోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు సిహెచ్ రమేష్‌బాబు ,రాష్ట్రవైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సంయుక్తకార్యదర్శి మందలనాగేంద్ర, వైసిపియూత్‌పవన్‌సాయి మొదలగువారు.

# కాలువ సమస్యకు పరిష్కారం చూపిన ఈఓ బ్రహ్మా రెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు శివారు ప్రాంతం కోటపల్లిలో కాలువ సమస్య పరిష్కారం అయింది. ఇటీవల పీలేరు ఇన్చార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మ రెడ్డిని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటపల్లిలోమురుగుకాలువసమస్యను ఈవో దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఈవోతక్షణమేజెసిబిసహాయంతోక్షేత్రస్థాయిలోకివెళ్లారు. అక్కడ ఉన్న మురుగు కాలువవర్షాలకుపూడిపోయిమురుగునీరుఅంతారోడ్డుపైపారుతూ ఉండ డాన్ని ఈవోగుర్తించారు.జెసిబితోకాలువలో పూడికలు తీయించి,చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగింప చేశారు. దీంతో స్థానికులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ – అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దం ఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరిం చాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమ స్యలను నాణ్యతగాపరిష్కరించాలనిపేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పిం చారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియో గించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేద్దాం : నరేంద్రబాబు మాదిగ

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలం, బండ్రేవు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుతోనే మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరిందని, ఎస్సీ వర్గీకరణ పోరాటయోధుడు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నమయ్య జిల్లా పర్యటనను విజయవంతం జరిగేలా చూడాలని ఎంఎస్పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ మాదిగలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ, జిల్లా ఇన్చార్జి కోట డానియల్ మాదిగలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను కోలాహలంగా డప్పుల వాయిద్యాలతో బాణాసంచా పేల్చి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో నరేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయం పట్ల మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి, ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేయడం జరిగిందన్నారు. ఆ ఉద్యమ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ



ద్వారా మాదిగ మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాలలో పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలోజనాభా ప్రాతిపదికన వర్గీకరణ అమలు కావడంతో ఎస్సీలకు లబ్ధి చేకూరిందన్నారు. సమాజంలో మాదిగలకే కాకుండా అన్ని వర్గాల వారికి వర్తించేలా ఆరోగ్యశ్రీ, వృద్ధులు,వితంతువులు, వికలాంగుల పెన్షన్ల పెంపు, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం పెంపు ఇలా అనేక ఉద్యమాలు చేసి ప్రభుత్వం నుండి ప్రజలకు సాధించి పెట్టడం జరిగిందన్నారు. ఏదో ఒక మారుమూల ప్రతిరోజు కుల వివక్షతలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా సమాజంలో ఇంకా దళితులపై వివక్షత దాడులు జరుగుతూనేఉన్నాయన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు కులవ్యక్షత పై కఠిన చర్యలు తీసుకొని దళితులపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.జిల్లాఇన్చార్జిడానిల్‌మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగ ఈనెల అక్టోబర్ 16వ తేదీన పీలేరులో జరిగే మాదిగల సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభను మాదిగలఅందరూకలిసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటప్ప మాదిగ, చౌడప్ప, నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగ, మహిళా నాయకురాలు రాములమ్మ, జయమ్మ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్లు గుండు సురేంద్ర, తంబళ్లపల్లిమండలఅధ్యక్షుడు గంగాద్రి, ములకల చెరువు మండల అధ్యక్షుడు మల్లికార్జున, మాజీ మండలాధ్యక్షుడు అంజి, రమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పీకేఎం ఉడా ఛైర్మనుగా డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు బాధ్యతలు

– శుభాకాంక్షలు తెలిపిన ఆర్.జె.వెంకటేష్ – ప్రోటోకాల్ పాటించకపోవడంపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పలమనేరు,కుప్పం,మదనపల్లి,పుంగనూరు,తంబళ్లపల్లి (పీకేఎం – ఉడా) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మనుగా డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ సురేష్ బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా ప్రభుత్వ విప్,శాసనసమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఐదు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఉడా చైర్మన్ పదవికి సమర్థుడైన సురేష్ బాబుని ఎంపిక చేయడం శుభపరిణామమన్నారు.సురేష్ బాబు తండ్రి బి.ఆర్ దొరస్వామి నాయుడు రాజకీయాల్లో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.బి.ఆర్.సురేష్ బాబు సారధ్యంలో పికేయం ఉడా ప్రగతి పథంలో నడవాలని ఆకాంక్షించారు.అయితే కార్యక్రమం ప్రారంభ



సమయంలో స్టేజిపైకి ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను ఆహ్వానించే సమయంలో ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రాటకొండ మధుబాబుకు రాష్ట్రస్థాయి పదవి ఉందని, తాను రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నానని మమ్మల్ని కనీసం గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు.పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబుపదేపదే చెబుతున్నారని,అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కార్యక్రమాల నిర్వహణలో ప్రోటోకాల్ పాటించి,సీనియర్‌నాయకులనుగౌరవిస్తే బాగుంటుందనిఆయనహితవుపలికారు.ఈ కార్యక్రమంలో పెరవలి నవీన్,నారా లోకేష్ యువసేన వ్యవస్థాపకులుకంచర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి ప్రజలకు ఓ వరం

రాష్ట్రంలో రెండవ స్థానానికి రైల్వే కోడూరు చేరుకున్న సీఎం సహాయనిధి - ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**చిట్వేలి ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సహాయ నిధి ప్రజలకు వరమని కష్టాల్లో ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, నేనున్నానని భరోసా ఇచ్చి సీఎం సహాయనిది బాధ్యత కుటుంబాలకు అందజేసే విషయంలో రైల్వే కోడూరు నియోజకవర్గం రాష్ట్రంలో రెండవ స్థానాన్ని చేరుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి పై ప్రజలకు నమ్మకమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేష స్పందన రావడం ప్రజలకు అందించిన సేవలే ఇందుకుకారణమని కష్టాల్లో ఉన్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయ నిధి దోహద పడుతుందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రాజ కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, అన్నారు. సోమవారం, మండలంలోని నాగవరం గ్రామానికి చెందిన అలిశెట్టి మల్లికార్జున, కుటుంబానికి సీఎం సహాయ నిధిని అందజేశారు. పెద్దూరు గ్రామానికి చెందిన బుంగ టవుల రామచంద్రయ్యకు చాపరో పల్లి, గ్రామానికిచెందినకోట భాను ప్రకాష్ కుటుంబానికి చిట్వేలి పట్టణంలో తుమ్మలపల్లి జయరామయ్య ,కుటుంబానికి రోళ్ళ మోహన్, కుటుంబాలకు సీఎం సహాయ నిధిని అందజేశారు. సహాయ నిధి ద్వారా కుటుంబాలకు అందజేసిన ఆర్థిక సహాయంతో ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి అందించిన సహాయ నిధి చెక్కులను స్వయంగా ఎమ్మెల్యే చేతులపై తీసుకున్నా కుటుంబాలు కళ్ళల్లో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి రైల్వే కోడూరు నియోజకవర్గానికి రెండవ స్థానం రావడం ఓ వరం లాంటిదని అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎన్నో కుటుంబాలు కష్టాల నుండి ఉపశమనం పొందిన ఆనందం వారి కళ్ళల్లో చూసామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనిఆయన గుర్తు చేశారు. గ్రామస్థాయిలో మారుమూల గ్రామాలలో కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో వారి కష్టాలను మా దృష్టికి తీసుకువచ్చి సహాయం పొందుతున్నకుటుంబాలుప్రభుత్వం పట్ల ముఖ్య మంత్రిపట్లఎంతో నమ్మకం ఏర్పడిందన్నారు. సహాయంఅంటే ఆ కుటుంబానికి భరోసా అన్నారు. అది ప్రభుత్వం అందజేయడం ద్వారా బాధ్యత కుటుంబాలకుభరోసాఇచ్చినట్లుగా ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేయడం అన్నారు. పేద బడుగు బలహీనవర్గాలకు సీఎం సహాయనిధి ఓ వరం లా మారిందన్నారు. సీఎం సహాయనిది చెక్కులను అందుకున్న కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాదాసునరసింహ, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, టిడిపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏదోటి రాజశేఖర్ నాయుడు, కొనిశెట్టి సుబ్బరాయుడు, దొండ్ల వాగు మధు, తుమ్మచట్లపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుపాకుల పెంచలయ్య, జనసేన యువ నాయకులు మద్దూరి మన్మధ, జనసేన మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మాదాసు శివ, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, వెంకటసుబ్బయ్య గౌడ్, మహంకాళి నాగేంద్ర, పవన్ రాజు, కూటమి నాయకులు సహాయనిధి తీసుకున్న కుటుంబాలు కూటమి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాద్రి నాయుడు భౌతికాయానికి నివాళులు అర్పించిన ప్రసాద్ బాబు



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** సంబేపల్లె మండలం గురిగింజకుంట గ్రామం నాయునివారిపల్లె కు చెందిన టిడిపి కార్యకర్త గురిగింజకుంట వెంకటాద్రి నాయుడు పార్థీవ దేహానికి సోమవారం నివాళులర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు. వెంకటాద్రి నాయుడు ఆదివారం స్కూటర్ లో వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకుని వారి స్వగ్రామంలో భౌతిక కాయానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగాప్రసాద్‌బాబుమాట్లాడుతూటిడిపి సీనియర్ కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు .టిడిపి ఆవిర్భావం నుండి మృతుడి నాన్న మల్లయ్య నాయుడు పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగారన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయంలో వీరి కుటుంబం కీలకమన్నారు.



# కారు ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు మృతి..



**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం అంగళ్లు రింగ్ రోడ్డు వద్ద సోమవారం కారు ఢీకొని మండలంలోని ఎర్రబల్లికి చెందిన రఘునాథ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

# మార్కెట్ వేలం పాట టైం మార్చాలి

రైతు సంఘం కలెక్టర్ కు వినతి



**రాయచోటి.రూరల్ మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వేలం పాట టైమ్ మార్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడు లు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు రాయచోటి కూరగాయల మార్కెట్ కు 9 మండలాల రైతులు తాము పండించిన పలురకాల కూరగాయలు ఆకుకూరలు మార్కెట్ కు తరలిస్తుంటారు అయితే మార్కెట్లో గతంలో కరోనా సమయంలో అర్ధరాత్రి సమయంలో కూరగాయల వేలంపాట నిర్వహించే వారు అప్పటినుంచి అలాగే కూరగాయల మార్కెట్ వేలం పాట సాగుతుంది దీంతో రైతులు అష్ట కష్టాలు పడి అర్ధరాత్రికి మార్కెట్ కు పండించిన కూరగాయలు ఆకుకూరలు తదితర వాటిని తీసుకురావడం చాలా ఇబ్బంది పడుతున్నారు పగలంతా తమ పొలాల వద్ద పండించిన పంటలను కోతలు కోసుకొని వాటిని బస్తాలలో బుట్టలలో నింపుకొని మార్కెట్కు తీసుకు రావడం చాలా ఇబ్బందిగా ఉంది కావున కరోనా వ్యాధి కంటే ముందు మార్కెట్ వేలం ఎలా నిర్వహించేవారు అలాగే కొనసాగించాలని కలెక్టర్ ను కోరారు కలెక్టర్ పరిశీలించి రైతులకు అనుకూలమైన సమయంలో వేలంపాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడికి ప్రయత్నించిన వారిని శిక్షించాలి

భారత న్యాయవాదుల సంఘం డిమాండ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ను సోమవారం తన విధుల్లో ఉండగా ఒక దుర్మార్గుడు దాడి చేయడానికి ప్రయత్నించడం సనాతన ధర్మాన్ని అవమానించిన వారిని వదిలి పెట్టమని కేకలు వేయడం దారుణమని అతనిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల వర్కింగ్‌ప్రెసిడెంట్ టీ.ఈశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తానుబాధ్యతలుచేపట్టినరోజునేభారత రాజ్యాంగమే సుప్రీం అని ప్రకటించారని ఆ రోజు నుండి మత చాందసవాదులు ఈ మాటలు భరించలేక రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ప్రధాన న్యాయమూర్తి పై కన్నేసి ఉంచారని, న్యాయవ్యవస్థ తాము చెప్పినట్లే నడుచుకోవాలని రాజ్యాంగం చెప్పినట్టు కాదని ఆలోచిస్తున్నా వారి కుట్రలో భాగమే ప్రధాన న్యాయమూర్తి పై ఈ దాడికి ప్రయత్నం జరిగిందని ఇది దేశానికి చాలా ప్రమాదకరమని వారన్నారు. ఇది జస్టిస్ గవాయి పై దాడిగా మనం చూడాల్సిన అవసరం లేదని ప్రజాస్వామ్య మనుగడకు ప్రధానమైన వెన్నెముకగా ఉన్న న్యాయవ్యవస్థ పై దాడగానే చూడాలని ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి దాడులను తీవ్రంగా వ్యతిరేకించాల్సినఅవసరంఉందని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే వాల్మీకి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

- వాల్మీకులకు టిడిపి నేత సుకుమార్ బాబు ఆహ్వానం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,పుంగనూరు పట్టణంలో నేడు అనగా(మంగళవారం) వాల్మీకి జయంతి వేడుకలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,వాల్మీకి నాయకులు కనుమకుంట్ల సుకుమార్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగాసోమవారంఆయనమాట్లాడుతూశ్రీరాముడిజీవిత చరిత్రను రామాయణంరూపంలో ప్రజలకు అందించిన మహనీయుడు,వాల్మీకి కులం లో జన్మించినమహాపురుషుడువాల్మీకిమహర్షిఅనికొనియాడారు. ఆయన జయంతి వేడుకలను ప్రతి ఏడాది ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది పుంగనూరు పట్టణంలోని ముడియప్ప సర్కిల్ వాల్మీకి విగ్రహం వద్ద ఉదయం10గంటలకిమహర్షివాల్మీకిజయంతివేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కావుననియోజకవర్గంలోనినలుమూలలనుండి వాల్మీకి కులబాంధవులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# అట్టహాసంగా పీకేఎం ఉడా చైర్మన్ బి.ఆర్.సురేష్ బాబు ప్రమాణ స్వీకారోత్సవం



▪ హాజరైన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,టిడిపి ప్రముఖులు ▪ తరలివచ్చిన టిడిపి నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పికేయం (పలమనేరు, కుప్పం,మదనపల్లి) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ గా బి.అర్.సురేష్ బాబు ప్రమాణ స్వీకార మహెూత్సవం అట్టహాసంగా జరిగింది.సోమవారం మదనపల్లి పట్టణం లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉన్న పికేఎం ఉడా కార్యాలయంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగి ంది.ముఖ్య అతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు,నగిరి ఎమ్మెల్యే భానుప్రకాష్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉడా అధికారులు సురేష్ బాబు చేత చైర్మనుగా ప్రమాణ స్వీకారం చేయించారు.హాజరైన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ నీతి,నిజాయితీ,నిబద్ధత,మంచి,మర్యాదలు,రాజకీయ విలువలు తెలిసిన వ్యక్తిగా సురేష్ బాబు గుర్తుకుసురేష్ బాబు గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,నారా భువనేశ్వరమ్మ చైర్మనుగా అవకాశం ఇచ్చారన్నారు. విద్యావంతుడై న బి.ఆర్ సురేష్ బాబు ఎంసెట్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా 10వ ర్యాంకు సాధించారని, తరువాత డాక్టర్ వృత్తిలో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు పొందారున్నారు.తన తండ్రి బి.ఆర్ దొరస్వామి నాయుడు 1978లో కుప్పం ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు.రెస్కో చైర్మన్,సమితి ప్రెసిడెంటుగా కుప్పం ప్రజలకు సేవ చేశారన్నారు.అలాంటి గొప్ప నాయకుడికి కుమారుడైన బిఆర్ సురేష్ బాబు కుప్పం ప్రజలకు నిత్యం అందు బాటులో ఉన్నారని పేర్కొన్నారు.బి.ఆర్.డి సేవా సంస్థ ద్వారా గత అనేక సంవత్సరాలుగా కుప్పం ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగు తున్నారని కొనియాడారు.వీరి కుటుంబం ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిందని,అక్కడ గుర్తింపు లేకపోవడంతో ఏడాది కిందట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరారని గుర్తుచేశారు.ఈయన మంచితనం,రాజకీయ విలువలు గుర్తించి ఎంతో కీలకమైన పీకేయం ఉడా చైర్మనుగా అవకాశం ఇచ్చారని తెలిపారు.కుప్పం నియోజకవర్గంతో పాటు ఈ పరిధిలోకి వచ్చే పలమనేరు, పుంగనూరు, మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వంలో పాల కులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మరిచారని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి ప్రజలకు సుపరి పాలన అందించాలని సూచించారు.2019లో ఇదే బి.ఆర్ సురేష్ బాబు కుప్పం నియోజకవర్గము నుండి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుపైనే ఎమ్మెల్యేగా పోటీ చేశారని,ఇప్పుడు ఆయన టీంలోనే పనిచేసే అవకాశం కల్పించారన్నారు.ఉడా పరిధిలోకి వచ్చే ఐదు నియో జకవర్గాలను సమానంగా భావించి రియల్ ఎస్టేట్ పరంగా అభివృద్ధి చేసి,ప్రజలకు విలువైన సేవలు అం దించాలని కోరారు.పీకేయం ఉడా చైర్మన్ బి.ఆర్.సురేష్ బాబు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యేలు,ముఖ్య నాయకుల సమక్షంలో తాను ప్రమాణస్వీకారం చేయడం సంతోషంగా భావిస్తున్నట్లు చెప్పారు.తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన తండ్రి దొరస్వామి నాయుడు మదనపల్లిలోని బీటీ కళాశాలలో డిగ్రీ చదవారని గుర్తు చేశారు.విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా గెలిచారని తెలిపారు.ఈ గెలుపును స్ఫూర్తిగా తీసుకొని ఆ తరువాత కుప్పం ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలియజేశారు.ఐదు నియోజకవర్గాల ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన తెలుగుదేశం అధిష్టానానికి ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా అన్ని నియమ నిబంధనలు పాటించి ఉడా అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ సమా వేశంలో ఉడా ఏపీఓ కే.ఆర్.మధు,పి.ఓ.సంధ్య,డీ ఈ మహేష్,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్,సీడ్స్ మల్లికార్జున నాయుడు,ఎస్.ఏ మస్తాన్,రాటకొండ మధు బాబు, రాటకొండ హర్ష,ఆర్.కె రామకృష్ణ ఆచారి,పెరవలి నవీన్,వంశీ శ్రీ నరసింహా,రాటకొండ రాజేష్,కంచర్ల శ్రీనివాసులు నాయుడు,నిరంజన్ నాని,కంచర్ల చింటూ, కంచర్ల మల్లికార్జున నాయుడు,మోహన్ రెడ్డి,రాజారెడ్డి, తెలుగు యువత నాయకులు అయూబ్ బాషా,బాలమాలి శేఖర్,సచివాలయ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.



# పనిముట్లపై జీఎస్టీ తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలి



▪ జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్దిపై అవగాహన కోసమే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

▪ జీఎస్టీ 2.0 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8000 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా ▪ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

▪ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్లు, వ్యవసాయ అనుబంధ రంగాల పనిముట్లపై జిఎస్టి తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటిలోని మార్కెట్ యార్డులో... వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధకం రంగాలకు సంబంధించిన ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్లు, తదితర వస్తువులపై జిఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పిం చేందుకు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99 శాతం వస్తు వులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతం లో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తు వులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుం దన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సం స్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పో తున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించు కునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోం దన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుం దన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించబడుతున్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పాత రేట్లు కొత్త రేట్లు తెలుసుకోవచ్చని ఈ అంశంపై ఒక వెబ్సైట్ కూడా ఉందని దాని ద్వారా కూడా జిఎస్టి వల్ల చేకూరి లబ్ధి గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాటా ్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రినరేంద్రమోడీ ఆధ్వర్యంలో నడప బడుతున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జిఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచిం చారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులం దరికీ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభంపై అవగాహన కల్పించేందుకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించబడుతోందని రైతులందరూ జిఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, ప్రజలు,పాల్గొన్నారు.





# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి : వ్యవసాయ కార్మిక సంఘం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరునియోజకవర్గంలో భూకబ్జా దారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని భూమి పక్కనే ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారికి సదరు భూములు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం 11 గంటలకు అన్నమయ్య జిల్లా రాయచోటి లో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసారు. ఇప్పుడు ఓబులవారిపల్లె మండలంలో ఎర్రగుంట కోట పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్. 1155 లో 120 ఎకరాలలో 1295/1,1295/ 2,1295/ 3,1295/4,1295/5,1294/1,1294/2, 70



ఎకరాలు ఒకే కుటుంబం వారికి గతంలో ఉన్న ఓబులవారిపల్లి మండల్ తాసిల్దార్ గతంలో ఉన్న ఓబులవారిపల్లి మండల్ తాసిల్దార్ లక్షలు రూపాయలు ముడుపులు తీసుకొని గిరిజన బిడ్డలు సాగు చేసుకున్నటువంటి భూమిని అగ్రవర్ణాల వారికి కట్టబెట్టడంతో గిరిజన బిడ్డలను భయ ప్రాంతానికిగురిచేసిసదరు భూముల్లో మామిడి మొక్కలు నాటారని, సదరు భూమిని కబ్జా చేసినటువంటి వారి పైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై కేసులు శివాజీ నగర్ గిరిజన బిడ్డలకు బాలురెడ్డిపల్లిఎస్సీఎస్టీబీసీమైనారిటీ అయినటువంటి వారికి సదరు భూములు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగోల మణి. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగాళ్ల శ్రీనివాసులు జ్యోతి చిన్నయ్య మర్రి సుమిత్రమ్మ ఓబులవారిపల్లి మండల పార్టీ కార్యదర్శి చింతలపూరి నాగమ్మ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం ఓబులవారిపల్లి మండల కార్యదర్శి మల్లిక వెంకటరమణ బాలిరెడ్డి పల్లి పంచాయతీ శివాజీ నగర్ గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# వెలుగు ఆనిమేటర్స్ సమస్యల పరిష్కరించాలి: సిఐటియు డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో వివో ఏ, వెలుగు ఆనివేటర్లు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 5జి సిమ్ము, సెల్లు, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయాలని, సెల్లు లేని వారు చేత ఆన్లైన్ వర్కులు చేయిస్తున్నారని, లేకుంటే తొలగిస్తామని వేధింపులు చేస్తున్నారని తక్షణం వాటిని సరపర చేయాలని రిమాండ్ చేస్తూ, సి సి రామానందరెడ్డికి డిమాండ్ నోటీసు ఇచ్చారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ఆఫీసు బయట ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫైవ్ జి మొబైల్ ఇచ్చేంతవరకు, ఆన్లైన్లో పనులు చేయలేరని అన్నారు . నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదన్నారు. సక్రమంగా వేతనాలు లేకుంటే ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పెంచిన వేతనాలు తప్ప కూటమి ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరం అయినా ఒక్క రూపాయి పెంచలేదన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. మూడుసంవత్సరాలకాలపరిమితిసర్కులర్ రద్దు చేయాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలి అన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి సిసిలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు . రెండు సంవత్సరాల శ్రీనిధి ఇన్సెంటివ్వాలన్నారు. గౌరవ వేతనాలు నేరుగా అకౌంట్లో వెయ్యాలన్నారు. రాజకీయ వేధింపుల అరికట్టాల న్నారు. సమస్యల పరిష్కరించే వరకుఉద్యమించాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోవివోఏ సంఘ నాయకులు నాగవేణి సోనియా ప్రసన్న వసంత జయలక్ష్మి, సునీత, పద్మ, లావణ్య, మునికృష్ణ,కవిత,బుజ్జమ్మ,అనిత,శ్రీదేవి,అరుణమ్మ, గంగమ్మ, విజయ, రమాదేవి, శైలజ, నందీశ్వరి, చంద్రావతి, శోభ, సరస్వతి, చంద్రయ్య పాల్గొన్నారు.

# కురవంక పంచాయతీకి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డు



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ చలపతి

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని కురవంక గ్రామపంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు దక్కింది. సోమవారం ఈ అవార్డును అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా సర్పంచ్ పసుపులేటి చలపతి అందుకున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ సర్పంచ్ చలపతిని అభినందించారు. ఇతర పంచాయతీ సర్పంచులు కురవంక అభివృద్ధిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో పంచాయతీలో మరింత అభివృద్ధికి పాటుపడతానన్నారు. పంచాయతీలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కొరత లేకుండా ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో పంచాయతీ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకుసాగుతాననిస్పష్టం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడరుగా కురవంక గ్రామపంచాయతీ వర్కర్ సురేష్ కు దక్కింది. ఈ అవార్డును అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగాఅందుకున్నారు. ఈస్వచ్ఛఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల,పంచాయతీ వర్కర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ వలయంలో చిక్కుకున్న 108 వాహనం

## – బి.కొత్తకోటలో రోజురోజుకు జటిలమవుతున్న సమస్య





**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగి పోతుంది. ట్రాఫిక్ సమస్యపై పోలీసులు పట్టించుకోకపోవడం మరింత ఇబ్బందికరంగా మారింది. మరీ ముఖ్యంగా సోమవారం 108 వాహనం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంది. బి.కొత్తకోట జ్యోతి చౌక్ నందు తరచు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. వన్ వేలో వాహన రాకపోకలను కొనసాగించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో డిఎస్పి బి.కొత్తకోటలోని ట్రాఫిక్ సమస్యపై స్థానిక పోలీసులకు పలు సూచనలు చేయడం జరిగింది. కానీ ఇదంతా మూడు రోజుల ముచ్చటే అన్న చందంగా మారిందని,పోలీసులు ఉన్నా లేనట్టే అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చేసుకొని బి.కొత్తకోట లో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేసే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణా రెడ్డికి పరామర్శ

## – త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నాయకుల ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలికిగాయమైఆసుపత్రిలోచికిత్స చేయించుకుని మదనపల్లి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుసింగంరామకృష్ణారెడ్డినిసోమవారంపలువురు కాంగ్రెస్ నాయకులుపరామర్శించారు. వారిఆరోగ్యపరిస్థితినిఅడిగితెలుసుకున్నారు. అన్నమయ్య జిల్లా డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్,రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుబాబా సర్దార్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ బాషాలు ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు. సింగం రామకృష్ణారెడ్డి ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తున్న సమయంలో ఓ యువకుడు బుల్లెట్ ద్విచక్ర వాహనంలో వచ్చిఢీకొనడంతోకాలు ఫ్రాక్చర్ అయిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్పార్టీశ్రేణులుసింగంరామకృష్ణారెడ్డిత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..